కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడే

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 04న సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్లో స్వీకరించే అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు మదనపల్లె, రాయచోటి, సుండుపల్లి, నిమ్మనపల్లి, రాజంపేట, మండలాల తాసిల్దార్లు రాయచోటిలో జరగనున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా మీ కోసం వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు, నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్కు సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.



విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 4 ఆగస్టు 2025 — 8 పేజీలు

ఇక రాచమార్గం !

ముద్దనూరు - కడప మధ్య 4లైన్స్ రహదారికి గ్రీన్ సిగ్నల్
రూ.1182 కోట్లతో పనులు..ఫలించిన ఎమ్మెల్యే ఆది కృషి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రహదారులు నాగరికతకు చిహ్నాలు రాకపోకలతో పాటు వృత్తి, వ్యాపారాల వృద్ధికి అవి ఎంతగానో దోహదపడతాయి. తద్వారా సంపదను సృష్టిస్తాయి. జనం బతు కులను బాగు చేస్తాయి. అలాంటి చక్కటి రహదారులు ఐదేళ్ల జగన్ పాలనలో కాన రాలేదు. గుంతల రోడ్లు ఎందరో అభాగ్యులను బలి తీసుకున్నాయి.వాటిపై ప్రయాణాల మూలంగా వాహనాలు తరచూ మొరాయించి మరమ్మతులు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో జనాల

2 లో

హంద్రీ నీవా, గాలేరు నగిరి కాల్వల

ఆధునికీకరణకు రూ.3500 కోట్లు

- రైతు బాంధవుడు సీఎం చంద్రబాబు
- ఒక్కరోజులోనే అన్నదాత సుఖీభవ పథకం
- 47 లక్షల మంది రైతులకు రూ. 3,800 కోట్లు చెల్లింపు
- గోదావరి జలాలను బనకచర్ల వరకు తీసుకొస్తాం
- రాయలసీమ కరువు నివారణకు శాశ్వత పరిష్కారం
- వెలిగల్లు ప్రాజెక్టు నుంచి కాలువలకు నీరు విడుదల
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర-గాలివీడు : రాష్ట్రంలోని రైతాంగాన్ని ఆదుకోవడానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అందులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.47 లక్షల మంది రైతుల వారి అకౌంట్లకు ఒకేరోజు రూ.3800 కోట్లు జమ చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని తద్వారా ఆయన రైతు బాంధవుడుగా మారాడని రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కొనియాడారు.ఆదివారం ఆయన జల వనరులశాఖ అధికారులతో కలిసి మండల కేంద్రానికి సమీపంలోని వెలిగల్లు ప్రాజెక్టు నుంచి కుడి కాలువకు నీటిని విడుదల చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జల వనరులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న కరువు కాటకాలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.అందులో భాగంగా ఈ ప్రాంతానికి నీటిని అందించే విధంగా గోదావరి నుంచి బనకచర్ల వరకు నీటిని తీసుకురావడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు.కొత్త కాలువల నిర్మాణాలు,పాతకాలువల ఆధునికీకరణ కోసం ఒక పైలట్ ప్రాజెక్టు కింద మహా యజ్ఞంగా భావించి లక్ష కోట్ల రూపాయలతో ఒక స్కీంను త్వరలోనే ముందుకు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. కృష్ణ గోదావరి జలాలను మనము కేవలం 800 టీఎంసీలు మాత్రమే నీటిని ఉపయోగించుకుంటున్నామన్నారు.గోదావరి నది నుంచి వేల టీఎంసీలు నీరు సముద్రం పాలవ్వడం జరుగుతోందన్నారు.ఈ నీటిని వివిధ ప్రాంతాలకు తరలించి నీటిని సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.హంద్రీ నీవా, గాలేరు నగిరి కాలువల పెండింగ్ పనుల కోసం వాటి ఆధునికీకరణ కోసం రూ.3500 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ కాలువల నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రైతాంగం సుభిక్షంగా మారతారని తెలిపారు. రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో గోదావరి జలాలను రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకుంటాం

వెలుగల్లు ప్రాజెక్టు నుంచి కాలువలకు నీటిని విడుదల చేయడం ద్వారా ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రోజుకు 60 క్యూసెక్కుల నీటిని కాలువలకు విడుదల చేయడం జరుగుతుందని ఇలా మూడు నెలల కాలం పాటు నీటి విడుదల కొనసాగుతుందని తెలిపారు.వెలుగల్లు

2 లో

ఎర్రబల్లె చెరువుకు నీళ్ల వదలడానికి గ్రీన్ సిగ్నల్

రాష్ట్ర సీఎం చంద్రబాబు అనుమతితో బీటెక్ రవి ప్రకటన

విశాలాంధ్ర - పులివెందుల : యర్రబల్లె చెరువుకు నీళ్లు వదలడానికి దీర్ఘకాలిక సమస్యను బీటెక్ రవి పరిష్కరించారు. ఆయన ఆదివారం విస్తృతంగా ఎర్రబల్లె చెరువును పరిశీలించి అక్కడి రైతులతో మాట్లాడడం జరిగింది.తలుపుల మండలం దాంపల్లె వద్ద ఉన్న నుంచి దాదాపు 15 కిలో మీటర్ల దూరం ఉంది ఎర్రబల్లె చెరువు ఇద్దరు సిఎంలుగా పని చేసిన కూడా యర్రబల్లె చెరువుకు నీళ్లు వదల లేక పోయారు. ఇక్కడి రైతులు ఎన్నో మార్లు ఎంపీ అవినాష్ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదు. స్వయంగా నేనే రంగం లోకి దిగి ఇక్కడ రైతులు అవస్థలు దృష్టిలో పెట్టుకుని యర్రబల్లె, నల్లపురెడ్డిపల్లె,మోటున్నతల పల్లె గ్రామాల ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దిశగా చూపించాం. ఎర్రబల్లె చెరువుకు నీటిని నింపడానికి ప్రస్తుతం ఉన్నటువంటి యొక్క చిత్రావతి రైట్ బ్రాంచ్ కెనాల్ నుంచి కేవలం ఎత్తిపోతల పథకం ద్వారా సఫిషి యంట్ వాటర్ ఇవ్వలేక పోతనందున వలన దీనికి నుంచి వయా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా మెయిన్ కెనాల్ 386 వద్ద పంప్ చేస్తారు అక్కడ నుంచి 420.2 వద్ద గలటక వెంట్ ను ఏర్పాటు చేయడం ద్వారా రోజుకు 30 కూసెక్కులు నీటిని ఎర్రవల్లె చెరువు తరలించవచ్చు .ఇప్పటికే, మేము కడప జిల్లా పర్యటనకు సీఎం చంద్రబాబు వచ్చినప్పుడు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ విషయాన్ని

2 లో

రాజ్యసభ సభ్యులు మేడా రఘునాధ్ రెడ్డిని

కలిసిన కువైట్ వైసీపీ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర – నందలూరు : రాజంపేట బైపాస్‌లో ఉన్న మేడా భవన్‌లో గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్. గల్ఫ్ అడ్వైజర్ నాయని మహేశ్వర్ రెడ్డి, కువైట్ కో కన్వీనర్ మన్సూర్ చంద్రశేఖర్ రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు వి.పి రామచంద్రారెడ్డి, పులపుత్తూర్ సురేష్ రెడ్డి, ఎన్ఆర్ఐలు రాజాసాబ్, గోపాల్ రెడ్డి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేడా రఘునాథ్ రెడ్డి గల్ఫ్‌లో ముఖ్యంగా కువైట్ లో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పేరుతో మీరు చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని తెలుపుతూ గల్ఫ్‌లో ఉన్న మన వారు ఇక్కడైనా అక్కడైనా ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు కువైట్, దుబాయి నుండి నేరుగా అయ్యేందుకు కృషి చేస్తున్నాని తెలిపారు. గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, గల్ఫ్ అడ్వైజర్ మహేశ్వర్ రెడ్డి, కో కన్వీనర్ మన్సూర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన వై.యస్.ఆర్. అన్నమయ్య జిల్లా నుండి సుమారు సుమారు 3 లక్షల మంది ఉన్నారని కువైట్, దుబాయి నుండి రేణిగుంట విమానాశ్రయానికి విమానాలు దిగేందుకు మీరు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. డిశంబర్ నెలలో కువైట్ యంపీని కువైట్‌కు ఆహ్వానించారు.

ఇక రాచమార్గం

(మొదటి పేజీ తరువాయి)

అకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో కొన్ని పనులు పరుగులు తీస్తున్నాయి. జాతీయ రహదారుల విస్తరణ పనులలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి కృషితో ముద్దనూరు నుండి ఎర్రగుంట్ల మీదుగా కడప విమానాశ్రయం వరకు మరో నాలుగు వరసల (జాతీయ) రహదారి నిర్మాణం పనులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. భూసేకరణతో కలిపి ఈ పనులకు రూ 1182 కోట్లుకేటాయించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ ఎడాదే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ముద్దనూరు వద్ద సుమారు ఐదు కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు కూడా నిర్మించనున్నారు. అలాగే చిలముకూరు వద్ద 7 కిలోమీటర్లు ఎర్రగుంట్ల వద్ద ఐదు కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయనున్నారు. జమ్మలమడుగు- పులివెందుల జాతీయ రహదారి నుండి ప్రారంభమయ్యే ఈ రహదారి ఎర్రగుంట్ల మీదుగా రాయచోటి- చాగలమర్రి జాతీయ రహదారిలో కలుపుతూ కడప విమానాశ్రయం వరకు నిర్మిస్తారు. పెరిగిన ట్రాఫిక్ సమస్య, కొనసాగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించిన నేపథ్యంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్గారి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాల మీదుగా రోడ్డు నిర్మాణం జరగనుండడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో వ్యవసాయ భూములకు ధరలు పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తుండడంతో రైతులు మరింత సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎర్రబల్లె చెరువుకు నీళ్లు వదలడానికి గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

సూచించినప్పుడు. సిఎం మరియు నీటిపారుదల అధికారులు. అన్ని శాఖల అధికారుల పర్యవేక్షణలో, సిఎం సూచనల మేరకు, అందరు అధికారులు కలిసి యర్రబల్లె చెరువుకు నీరును అనుసంధానించడానికి ఏ ప్రదేశంలో వెంట్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందో నిర్ణయించారు. మేము రెండు నుండి మూడు రోజుల్లో ఈ వెంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని కాలువకు ఎప్పుడు నీళ్లు వచ్చిన కూడా యర్రబల్లె చెరువుకు నీళ్లు విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తద్వారా యర్రబల్లె పరిసర గ్రామాలు అయినటువంటి అన్ని గ్రామాలకు భూగర్భ జలాలు సమృద్ధిగా లభిస్తాయని ఇంతటితో శాశ్వతంగా సాగునీటి సమస్య, తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు పుష్ప నాథ్ రెడ్డి, ముసల్ రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరు నాయకులు పాల్గొన్నారు.

విచ్ఛిన్నమవుతున్న కుటుంబ వ్యవస్థ

విశాలాంధ్ర కడప బ్యూరో : కుటుంబ వ్యవస్థ ఇక నిలబడదు. అతి తొందరలోనే కుటుంబ వ్యవస్థ పూర్తిగా కూలిపోతుంది. ఈ రోజుల్లో ఎవ్వరూ కుటుంబం అంటే ఇష్ట పడటం లేదు. దౌర్భాగ్యకరమైన పరిస్థితి కుటుంబం అంటే ఇష్టం లేకున్నా ఏదో తూతూ మంత్రంగా ఇష్టం అన్నట్టు నటిస్తున్నారు. నిజానికి మనుష్యులు అంటేనే జనాలకు అసహ్యం పుడుతుంది, దగ్గరి వారు అంటే నచ్చడమే లేదు.

కుటుంబ వ్యవస్థ విచ్చిన్నం అవడానికి కొన్ని ప్రధానమైన కారణాలు :

- అతి తెలివి.
- చిన్న తప్పును కూడా భరించే శక్తి, సహనం లేవు.
- అందరూ సమానమే అనే వింత భావన పెరగటం (ప్రజాస్వామ్యం),
- పెద్దలూ, పిల్లలూ అందరూ కూర్చొని మాట్లాడుకొనక పోవడం.
- ఎంతసేపూ వినోద కార్యక్రమంలో మునిగి పోవడం. ఎక్కడో ఉన్న సినిమా నటులు, ఈరోజు ఉదయం ఏమి చేశారో చెప్ప గలుగుతున్నారు. కానీ, ఇంట్లోని వారు ఎప్పుడు ఏమి చేస్తున్నారో చెప్పలేని దుస్థితి వచ్చేసింది.
- చిన్నదానికి అలిగి దగ్గరి వారికి కూడా దూరం జరుగు తున్నారు.
- ఎవరో ఒకరి నోటి దురుసుతనం కుటుంబం మొత్తం చిన్నాభిన్నం కావడానికి కారణం అవుతుంది.
- ఆర్థిక సమస్యల వల్ల ఇంటి పెద్దలు సరిగ్గా, దృఢంగా, బలంగా నిర్వహించలేక పోవడం కూడా ఒక కారణం.
- ఇంట్లో భార్యా భర్తలు (తల్లి దండ్రులు) చీటికి మాటికి తగాదా పడుతూ ఉంటే ఇంటిల్లి పాది ఏదో దిగులుతో ఉంటున్నారు. అన్ని కుటుంబాల్లో గొడవలు, కొట్లాటలు చూసి కుటుంబం అంటే జడుసు కుంటున్నారు. అన్యోన్యంగా, ప్రేమతో, అవగాహనతో ఉన్న కుటుంబాలు కనబడక పోవడంతో ఆ వ్యవస్థపై నమ్మకం పోయింది. అందుకే యువత పెళ్ళిళ్ళు చేసుకోవడం లేదు. 31 దాటినా పెళ్లి ముచ్చట ఎత్తడమే లేదు. గత 30, 40 ఏళ్ళల్లో మనస్ఫర్థలు, గొడవలతో విసిగి వేసారిన జనం అలాంటివ్యవస్థ వద్దు బాబోయ్ అని తమ పిల్లలకు నేరుగానే చెబుతున్నారు.
- ఆర్థిక అవసరాలు, వ్యత్యాసాలు, పోల్చుకోవడం తదితర కారణాల వల్ల కూడా కుటుంబ వ్యవస్థ నిలబడ లేకుండా పోతుంది.
- మనుష్యులు అంటేనే విలువ లేదు. మనిషికి మరో మనిషి అంటే విసుకు వచ్చేసింది. అధిక జనాభా, సుఖ లాలస, సుఖాలకు అడ్డు వచ్చిన వారిని అంతమొందించే తెంపరితనం కూడా వచ్చింది.
- మధ్య వర్తిత్వం వహించే పెద్దలు లేకుండా అయ్యారు. దీంతో ఎవ్వరిష్టం వారిదే అయ్యింది.
- కుటుంబ నిర్వహణ ఒక కళ. ఆ కళ అందరికీ లేకపోవడం వల్ల కూడా వ్యవస్థ అతలా కుతలం కావడానికి కారణం అవుతుంది.
- మానవ ప్రవర్తనపై కనీస అవగాహన లేని దుస్థితి వచ్చింది. మొరటుగా ప్రవర్తిస్తున్నారు. నేను నాభార్య/భర్త అనే సిద్ధాంతం పోయి “నేనే నేను” “నేను నేనే” అనే సిద్ధాంతం వచ్చింది. పిల్లలకు పెళ్లి కాగానే వేరుపడేయటం ఆచారమైనది. ఇంట్లో ఉంచు కోవాలంటే భయ పడుతున్నారు. అంత్య నిష్టూరం కన్నా ఆది నిష్టూరం మేలు అంటున్నారు. కుటుంబ విలువలు, కట్టు బాట్లు ఇక ఉండవు. ఎవ్వడిష్టం వాడిదే అయ్యే రోజులు అప్పుడే వచ్చినవి. అన్నాదమ్ములు, అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ళ, భార్యా భర్తల మధ్య బలమైన బంధాలు ఇప్పుడు లేనే లేవు. సమస్త మానవ సంబంధాల కథ కంచికి చేరుతున్నారు. ప్రస్తుతం నడుస్తుందంతా ఒక నాటకం. ఒక జగన్నాటకం. ఈ నాటకం కూడా ఇంకొన్నాళ్ళకి పూర్తిగా ఉండకుండా పోతుంది. ఇంకా పచ్చిగా అవుతారు.
- సామాజిక మాధ్యమాల పైన ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలే తమకి నిజమైనవి అని అపోహలో బతుకుతున్న జనం. ఎవరైనా చనిపోతే ఒక ఆకర్షణీయమైన సందేశం లేదా (రిప్) ఆత్మకు శాంతి కలుగును గాక అని పెట్టి అంతటితో వదిలేస్తున్నారు. మోయడానికి కూడా నలుగురు వచ్చే పరిస్థితి ఉండదు. దీనికి అందరూ, అన్నీ కారణములే. ఉన్నవారంతా అటు ఇటు గానీ వింత జాతి. ఇది ఇంతే. అది అంతే. ఎవ్వరూ ఏమీ చేయ లేరు. ఇదంతా ఊరకే అనుకోవడం తప్ప ఏమీ చేయలేము. అరణ్య రోదన మాత్రమే.

బాబు షూరిటీ మోసం గ్యారెంటీ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మున్సిపాలిటీలోని 25 26 వార్డుల్లో భావనారాయణ నగర్ లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే నినాదానంతో కూటమి ప్రభుత్వం మేని ఫెస్టో రీ కాల్ చేసే కార్యక్రమం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి దేవసాన్ని ఆదిత్య రెడ్డి బద్వేల్ మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో. నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాక మల్ల రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పుత్త మహేష్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పుత్త శ్రీరాములు రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గాజులపల్లి కేశవరెడ్డి మున్సిపాలిటీ ఏరియా కన్వీనర్ పంగా చెన్న కృష్ణారెడ్డి కౌన్సిలర్ బండి చెన్నయ్య పంగా నారాయణరెడ్డి రామచంద్ర నాయుడు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బివి సుబ్బారెడ్డి మలావతుల చెనరాయుడు మున్సిపల్ సెక్రెటరీ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధునికీకరణకు రూ.3500 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని ఖరీఫ్ సీజన్ గాను ఈ నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కాలువలకు నీటి విడుదలతో కాలువకు సమీపంలోని బావులు, బోరుబావులు,చెరువుల్లోకి నీరు చేరడంతో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్.ఈ అబ్దుల్ సమీ,ఈఈ శ్రీనివాస్ రెడ్డి,డిఈఈ లు భాస్కర్ బాబు,శిరీష్ కుమార్, సురేష్ బాబు,రమణయ్య, ఏఈ సాంబ,వర్క్ ఇన్స్పెక్టర్ వెంకయ్య,నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,మండల టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వెళ్లే దారిలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్!

విశాలాంధ్ర - కడప : వేములలో పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారిలో రక్షణ చర్యల లేకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంచబడినది. పిల్లలు స్కూల్‌కి వెళ్లే ఈ మార్గంలో నిత్యం ఈ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనుండే వెళ్లాల్సి రావడం ప్రమాదం జరిగే అవకాశం చాలా ఉంది. అంతే కాక ఈ ముందర అంగన్వాడి కేంద్రం కూడా ఉన్నది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎలాంటి కంచె లేకపోవడం వల్ల చిన్నపిల్లలు అటుగా వెళ్లే సమయంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. తక్షణమే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులే కాకుండా స్థానికులు కూడా ఈ దారిని ఉపయోగిస్తున్నారు. కనుక త్వరితగతిన కంచె ఏర్పాటు చేయడం లేదా ట్రాన్స్‌ఫార్మర్‌ను మరొక భద్రమైన ప్రాంతానికి తరలించడం అత్యవసరం.

వికలాంగులకు వయోవృద్ధులకు సహాయపరికరాలను గుర్తింపు శిబిరాలు

విశాలాంధ్ర - సింహాద్రిపురం : మండలంలో 60 సంవత్సరాల దాటిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు వివిధ రకాల సహాయ పరికరాలు అందించేందుకు అవసరమైన స్కానింగ్ శిబిరం ఆగస్టు 4 సోమవారం నాడు మండలం లోని సింహాద్రిపురం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయునట్లు వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేవారు వికలాంగుల వారి సదరం మెడికల్ సర్టిఫికేట్, ఆధార్, రేషన్ కార్డులు, యు డి ఐ డి వైకల్య గుర్తింపు కార్డు, ఫోటోలతో వయవృద్ధిలో రెండు ఫోటోలు ఆధార్ రేషన్ కార్డులతో ఈ క్యాంపు హాజరవ్వాలన్నారు. మండలంలోని అర్హులను వికలాంగులు వయోవృద్ధులు ఈ క్యాంపు ను సద్విని చేసుకోవాలని. వివరాల కోసం 92 47 33 98 15 ఈ నెంబర్ను సంప్రదించాలన్నారు.

20 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 20 మంది కంటి రోగులకు ఆపరే షన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయ చోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు, పీలేరు నియోజకవర్గంలోని కెవిపల్లె, ఎర్రవారి పాలెం, కలకడ,కలికిరి,గుర్రంకొండ, పెద్దమం డెంలతో పాటు కదిరి, ఎన్.పీ. కుంట, చక్రాయ పేట నుండి 45 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించారు. 20 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఉచితం గా అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి, అప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సిక్స్‌లో అన్నదాత సుఖీభవ పథకం విడుదలపై హర్షం

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నదాత సుఖీభవ పథకం కింద సూపర్ సిక్స్‌లో భాగంగా విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. నిమ్మనపల్లి బస్టాండ్‌లో ఎన్టీఆర్ ఫోటోకు ధాన్యా భిషేకం చేసిన టీడీపీ కార్యకర్తలు అతిథిగా పాల్గొన్నారు. రాజంపేట టీడీపీ అధికార ప్రతినిధి ఆర్య వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో కూటమి ప్రభుత్వం ఏదైతే హామీలు ఇచ్చిందో వాటిని తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. మొట్టమొదట జాతీయ పింఛన్లను ఎన్టీఆర్ భరోసా కింద నాలుగు వేల రూపాయలకు పెంచి అరియర్స్‌తో సహా చెల్లించారన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుద ల చేశారని ఎన్నో రోజులుగా నిరుద్యోగులు ఎదురుచూస్తున్న నోటిఫికేషన్ విడుదలతో వారి కళ్ళలో ఆనంద భాష్పాలు నింపాయన్నారు. ఐదు రూపాయలకే పేదలకు భోజనం పెడుతూ అన్న క్యాంటీన్లను తెరవడం జరిగిందన్నారు. తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ చదువుకోవడానికి ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు అకౌంట్ లో వేయడం జరిగిందని ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నారని దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారన్నారు. మరమగ్గాలో వేసే నేతన్నలకు 200 యూనిట్లు వరకు కరెంటు ఉచితంగా ఇస్తున్నారని పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ వరకు ఉచితంగా ఇస్తున్నారని తెలియజేశారు. ప్రజల సమస్యలు బాధ్యతతో పరి ష్కరించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని సువరిపాలన తొలి కాడికి పేరుతో కార్యకర్తలు ప్రతి ఇంటికి వచ్చి ప్రజల సమస్య లను గుర్తిస్తున్నారని వారి వ్యక్తిగత సమస్యలను పరిష్కరిం చడానికి చొరవ చూపుతారని తెలియజేశారు ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ మునిరత్న అఫ్రోచ్కాన్ జనసేన కార్యకర్తలు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు.

సంక్షిప్త వార్తలు

క్రీడా పాఠశాల అవసరాలు, సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక :శాప్ డైరెక్టర్లు రమణారావు, రవీంద్రనాథ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం శివార్లలో ఉన్న క్రీడా పాఠశాల అవ సరాలు, సమస్యలు, క్రీడాకారుల అభిప్రా యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని శాప్ డైరెక్టర్లు రమణారావు, రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఆదివారం క్రీడా పాఠశాలను తనిఖీ చేసిన అనంతరము ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ క్రీడా పాఠశాలలో కొన్ని లోపాలను గుర్తించామని తెలిపారు. ముఖ్యంగా క్రీడా కారుల వసతి, మెనూ ప్రకారం పౌష్టికా హారం, మైదానాలు, అవసరాలను తెలుసు కున్నామని చెప్పారు. క్రీడలకు అవసరమైన వసతులను సమకూర్చేందుకు నిధులు కేటాయించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. అవసరమైన నిధు లను తెచ్చి క్రీడాకారుల వసతులను మెరు గుపరుస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి అరుణ కుమారి, పీఈటిఅసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, వ్యాయామ ఉపా ధ్యాయులు సాజిద్, పిఈటిలు పాల్గొన్నారు.

ఎస్ఎల్ఆర్ హాస్పిటల్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంపరిధిలోనే స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మైదుకూరు పట్టణంలో ఎస్ఎల్ఆర్ హాస్పిటల్ వైద్యాధి కారి,మూలే రామ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపు నందు కొలెస్ట్రాల్ షుగర్ పరీక్ష లంగ్ పరీక్ష ఏ ఈ సి (అలర్జీ పరీక్ష) హెచ్ బి ఏ, వన్ సి,సి బి పి మొదలగు పరీక్షలు అన్నీ కూడా దాదా పుగా రూ.4వేలు విలువ చేసే పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వందకు పైగా ఓపి రావడం జరిగింది. ఈ మెగా క్యాంప్ నందు స్థానిక ప్రజాపరిషత్, అధ్యక్షులు చిలేకాంపల్లి వీర నారాయణరెడ్డి టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మెడికల్ క్యాంపులో ప్రత్యేకంగా హాజరై క్యాంపు సమీక్షించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మండలంలో అధికంగా పేదవాళ్లు ఉన్నారని మెరుగైన వైద్యం కోసం కడప ప్రొద్దుటూరు కార్పొరేట్ హాస్పిటల్ వెళ్లాలంటే, ప్రజలు ఇబ్బందులు పడి వెళ్లేవారని మన గ్రామంలో అయితే ఎస్ ఎల్ ఆర్ హాస్పిటల్ వారు ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడంతో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించు కోవడం అభినందనీయమని హాస్పిటల్ సిబ్బంది కూడా మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి క్యాంపులు మరెన్నో జరపాలని పేద ప్రజలకు వైద్యం అందిం చడంలో ప్రత్యేక శ్రద్ధ చూపించిన ఆస్పటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు హరిహర వీరమల్లు సినిమా చూపించిన జనసేన రాష్ట్ర కార్యదర్శి మై ఫోర్స్ మహేష్

విశాలాంధ్ర-మదనపల్లె: మదన పల్లిలోని దేవత నగర్ నాలుగవ నెంబర్ రోడ్డులో ఉన్నటువంటి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నా రులకు, వృద్ధులకు సిబ్బందికి స్నేహి తుల దినోత్సవ శుభాకాంక్షలు తెలు పుతూ బహుమతిగా రాష్ట్ర జనసేన కార్యదర్శి మై ఫోర్స్ మహేష్ హరిహర వీరమల్లు చిత్రా నికి తీసుకెళ్లి వారికి తినుబండారాలు తీసిచ్చారు. ఈ సందర్భంగా సమస్త జనరల్ సెక్రటరీ ఏ కవితా రాణి మాట్లాడుతూ హరిహర వీరమల్లు మంచి చారిత్రాత్మకమైన సినిమా ఈ సినిమాను పిల్లలందరికీ చూపించవలసిన అవసరం ఉందన్నారు. చైతన్యస్వచ్ఛంద సేవా సంస్థలోని పిల్లల ఆనందాలకు అవధులు లేవని, ఈ సంతోషానికి కారణమైనమై ఫోర్స్ మహేష్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు, స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎద్దుల ఈశ్వర్ రెడ్డి సేవలు మరువలేనివి : మాజీ ఎంఎల్‌సి దేవగుడి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ పితామహుడు, స్వతంత్ర సమరయోధుడు, ప్రజల కోసం జీవితాన్ని అంకితం ఇచ్చిన దివంగత మాజీ పార్లమెంటు సభ్యులు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి సేవలను జాతి ఎన్నటికీ మరువదని శాసనమండలి మాజీ సభ్యులు దేవగుడి నారాయ ణరెడ్డి నొక్కి వొక్కానించారు. ఆది వారం దివంగత ఈశ్వర్ రెడ్డి 39వ వర్ధంతిని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగు పాత బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి దేవగుడి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు ఎంపీగా ఒక మారు ఎంఎల్‌సిగా ప్రజాసేవకు అంకితమై జిల్లా సమగ్ర అభివృద్ధికి బాటలు వేశారని గుర్తు చేశారు. తన వాటా కింద సంక్రమించిన భూమిని పేదలకు పంపిణీ చేసి జన హృదయాల్లో చెరగని ముద్ర వేశారని దేవగుడి అభిప్రాయపడ్డారు. ఈ కారణంగానే గండికోట రిజర్వాయర్‌కు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎద్దుల ఈశ్వర్ రెడ్డి పేరును నామకరణం చేయడం జరిగిందన్నారు. స్వతంత్ర పోరాటంలో జైలు జీవితం గడిపి చివరి దశలో పార్టీ కార్యాలయంలోనే ఉంటూ తుది శ్వాస విడిచిన ధ్రువతారగా ఈశ్వర్ రెడ్డి నిలిచిపోయారని దేవగుడి శ్లాగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎంవి సుబ్బారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

మిట్స్‌లో జాతీయ అర్హత, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-మదనపల్లె: నీట్ జాతీయ అర్హత, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్ష పిజి పరీక్షను మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో విజయవంతంగా నిర్వహించబడిందని యూని వర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. మొత్తం 200 మంది అభ్యర్థులను కేం ద్రానికి కేటాయించారు అని, వారిలో 140 మంది అభ్యర్థులు హాజరయ్యారు మరియు 60 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు. పరీక్ష సజావుగా ప్రారంభమైందన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి :ఏపీ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు ఓబులేసు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కమలాపురం తాలూకా అధ్య క్షులుగా ఎంపికైన ఓబులేసు స్పష్టం చేశారు. ప్రభుత్వంతో సామరస్యంగా చర్చించి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా ఓబులేసు హామీ ఇచ్చారు. ఎర్రగుంట్ల పిహెచ్‌సిలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వ హిస్తున్న ఓబులేసును సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. కాగా సంఘం నూతన కమిటీలో ఓబులేసుతో పాటు మరో 17 మందికి వివిధ హోదాలలో స్థానం కల్పించారు. సంఘం ప్రతినిధులు రమేష్ కుమార్, కృష్ణమోహన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

కుషావతి నదీ తీరంలో వ్యర్థాలు వెంటనే తొలగించండి :మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-గాలివీడు : పట్టణంలోని కుషావతి (చిన్నేరు)నదీ తీరాన ఇబ్బడిముబ్బడిగా వేస్తున్న చెత్తా చదారాన్ని వెంటనే తొలగించాలని రాష్ట్ర యువజన, రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం గాలివీడులో పర్యటించిన మంత్రిని కలసిన స్థానికులు కుషావతీ నదీ తీరంలో వ్యర్థాలు వెయ్యడం వలన దుర్వాసనతో చుట్టుపక్కల నివాసం వుంటున్న తాము తీవ్ర అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం అనేక మార్లు అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో మంత్రి దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన తక్షణమే వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అక్కడున్న డంపింగ్ యార్డ్ ను కేటాయించిన చోటకు తరలించాలని సూచించారు.

రంగారావు సేవలు అభినందనీయం :ఎంఇవోలు నిర్మల, రఘునాథరాజు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఉపా ధ్యాయునిగా నలభై ఒక్క సంవత్సరాల సుధీర్ఘకాలం పాటు విద్యారంగానికి బి.రం గారావు చేసిన సేవలు అభినందనీయమని కాశినాయన, రాజంపేట ఎంఇవోలు నిర్మ ల, రఘునాథరాజు తెలిపారు. కాశి నాయన మండలంలోని వరికుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పిఎస్ హెచ్‌ఎంగా పనిచేస్తూ పదవీ విరమణ చెందిన రంగారావు సన్మానకార్యక్రమం రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఇవోలు మాట్లాడుతూ 41 సంవత్సరాల సర్వీసులో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. ఎస్టీయు రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, సుబ్రమణ్యంలు మాట్లాడుతూ పదవీవిరమణ చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలైన గ్రాట్యుటీ, హాఫ్ పే లీవ్ ఎన్ క్యాష్ మెంట్, జిఐఎస్ తదితర చెల్లింపులు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం రీజియన్ లోని కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల మండలాల ఎస్టీయు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయ కులు చంద్రహాసరెడ్డి, వాకా చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, శేఖర్ బాబు, సత్యనారాయణ, గురయ్య, వెంకటరామయ్య, శ్రీనివాసులు, రవీంద్రబాబు, వెంకటరెడ్డి, నారాయణ, బి.శ్రీనివాసులు, కస్తూరి శ్రీనివాసులు, మూల రామక్రిష్ణారెడ్డి, నాలుగు మండలాల ఎస్టీయు కార్యకర్తలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, రంగారావు బంధుమిత్రులు పాల్గొన్నారు.

రమణారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గజ్జల రమణారెడ్డి కి బ్రెయిన్ స్ట్రోక్ సోకి వచ్చింది. తిరుపతి కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది కొంచెం బాగయిన తరువాత ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి తదితరులు ఆదివారం రమణారెడ్డి నివాసానికి వెళ్లి ఆరోగ్యం గురించి ఆందోళన చెందవద్దు మీకు మేము అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు.

వికలాంగులకు గుర్తింపు శిబిరాలు

విశాలాంధ్ర - సింహాద్రిపురం : మండలంలో 60 సంవత్సరాల దాటిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు వివిధ రకాల సహాయ పరికరాలు అందించేందుకు అవసరమైన స్కానింగ్ శిబిరం ఆగస్టు 4 సోమవారం సింహాద్రిపురం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిబిరాన్ని ఏర్పాటు చేయునట్లు వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేవారు వికలాంగుల వారి సదరం మెడికల్ సర్టిఫికేట్, ఆధార్, రేషన్ కార్డులు, యు డి ఐ డి వైకల్య గుర్తింపు కార్డు, ఫోటోలతో వయవృద్ధిలో రెండు ఫోటోలు ఆధార్ రేషన్ కార్డులతో ఈ క్యాంపు హాజరవ్వాలన్నారు. మండలంలోని అర్హులను వికలాంగులు వయోవృద్ధులు ఈ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్పొరేట్ స్కూళ్లను తలపిస్తున్న

హిమకుంట్ల జడ్పీ పాఠశాల

- ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన
- దాతల సహకారం చదువుకు ఉపకారం
- విద్యతోపాటు క్రీడలకు ఆటపాటలకు ప్రాముఖ్యం
- పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల కృషి
- ఒత్తిడి లేని చదువులు విద్యా వికాసానికి పునాదులు

విశాలాంధ్ర -సింహాద్రిపురం : బ్యాగు నిండా పుస్తకాలు, బట్టీ చదువులు తోటి పిల్లలతో పోలికలు తీరిక లేనంత హోమ్ వర్క్ ఇది మన పాఠశాలల విద్యా విధానం పిల్లలు సహజ మనో వైజ్ఞానిక వికాసానికి అడ్డుకట్టలు వేస్తున్న ఈ పోకడలను కట్టిపెట్టి వారికి ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పిస్తున్న బడులు అక్కడక్కడ కనిపిస్తుంటాయి బడి అంటే బంది కాన కాదని పిల్లలు తమదైన ఆలోచనల్లో స్వేచ్ఛగా విహరించే మైదానమని కడప జిల్లా, సింహాద్రిపురం మండల పరిధిలోని ,హిమకుంట్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల చాటి చెబుతుంది. కార్పొరేట్ విద్య నేడు ఖరీదుగా మారింది ఎల్కేజీ నుంచి హైస్కూల్ విద్య వరకు లక్షల్లో ఖర్చవుతుంది. సామాన్యుడు ప్రైవేట్ పాఠశాల అంటే భయపడుతున్నాడు మధ్యతరగతి కుటుంబాలు కార్పొరేట్ స్కూల్ గడప తొక్కలంటే హై స్కూల్ తరగతుల విద్యకు లక్షల రూపాయలు అప్పు చేయాల్సిందే, దీంతో ఉన్నత చదువులు చదివించలేక చతికిల బడుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా. విద్యార్థులను తీర్చిదిద్దుతుంది హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల . దాతల సహకారంతో కనీస వసతులే కాకుండా చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు. పాఠశాలల్లో చదువుకొని మంచి ఉన్నత స్థానంలో ఉన్నవారు ఈ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నారు. పరీక్ష ఫలితాలలో నెగ్గగా, క్రీడలలోను తనదైన శైలిలో విద్యార్థులు సత్తా చాటుతున్నారు. పాఠశాలలో అడుగుపెట్టగానే మంచి ఆహారధమైన వాతావరణం అను అనుభూతిని కలిగిస్తుంది. పచ్చని మొక్కలు స్వాగతం పలుకుతాయి. ఒక సారీ పాఠశా లలో చేరిన విద్యార్థి మరొకసారి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల పై కన్నెత్తి కూడా చూడడు. ఇలాంటి వసతులు హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. ఆ పాఠశాల గురించి..పచ్చని చెట్లు, ఆహ్లాద రకమైనవాతావరణం. ఒత్తిడి లేని చదువు అన్ని మౌలిక సదుపాయాలు ఆ పాఠశాల సొంతం. రాష్ట్రస్థాయి విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తూ కీర్తిప్రతిష్టలు సంపాదించుకుంటుంది. సింహాద్రిపురం మండలంలోని హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాధించిన ఘనత. ఇందులో చదువుకున్న వారు, పని చేసిన వారు, బదిలీలపై వెళ్లినవారు, పదవ తరగతి చదువుకొని వెళ్లినవారు ఈ పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్నారు. నాణ్యమైన విద్యతోపాటు, ఎన్నో ప్రతిభ అవార్డులు వచ్చేలా కృషి చేస్తారు. పాఠశాల ఆవరణం సుందర వనాన్ని తలపిస్తుంది. పచ్చని మొక్కలు, చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులకు, క్రీడామైదానం, ఓపెన్ జిమ్, పార్క్ ఇలా ఎక్కడలేని వసతులు ఈ పాఠశాలలో సమకూరాయి. మండలంలోని హిమ కుంట్లలో 1999లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థాపించారు. అప్పటినుంచి ఇప్పటివరకు అభివృద్ధి పథంలో పరుగులు తీస్తూనే ఉంది. నేడు హై స్కూల్ విద్యార్థులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రస్తుతానికి పాఠశాలలో విద్యార్థుల మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 320 మంది విద్యార్థులు ఉన్నారు ఈ పాఠశాలలకు చుట్టుపక్కల గ్రామాలైన దిద్దే కుంట, బోనాల, అంకెనవారిపల్లి, గురజాల, బిదినం చెర్ల, బి చెర్లోపల్లి, అక్కుల గారి పల్లి, ఎర్రం రెడ్డి పల్లి, పెద్ద కుడాల, సింహాద్రిపురం, అంకాలమ్మగూడూరు, అగ్రహారం, కడప నాయనవారిపల్లె, గ్రామ విద్యార్థులు వస్తూ ఉంటారు. నాణ్యమైనవిద్యతో పాటు క్రీడల్లో కూడా మంచి శిక్షణస్తున్నారు.10వ తరగతి పరీక్ష ఫలితాలలో పదికి పది పాయింట్లు సాధించిన ఘనత ఈ పాఠశాలలకే దక్కింది. క్రీడల్లో సైన్స్ వేర్, అనేక పోటీలలో ఉతమ ప్రతిభ కనబరిచి ఎనో అవార్డులు ,బహుమతులు సొంతం చేసుకున్నారు.

దాతల సహకారంతో పాఠశాలలకు డిజిటల్ గదులను నిర్మించారు. పార్కు ,గ్రౌండ్, ఓపెన్ జిమ్, మధ్యాహ్న భోజన ప్లేట్లు, వాటర్ ప్లాంట్, అందజేశారు.

కార్పొరేట్ దీటుగా విద్యాబోధన

కార్పొరేట్ పాఠశాలకు దీటుగా హిమ కుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబోధన సాగుతుంది. కంప్యూటర్ల సైతం అందుబాటులో ఉన్నాయి. అదునికథను ఉపయోగించి విద్యను అందజేస్తున్నారు. మినరల్ వాటర్, ఉచిత పుస్తకాలు, డైనింగ్ హాల్, కూర్చోవడానికి బల్లాలు, పాఠశాలలో అందుబాటులో ఉన్నాయి.

త్రిపుల్ ఐటీ కి విద్యార్థుల ఎంపిక

హిమకుంట్ల స్కూల్ నుంచి ప్రతి ఏటా త్రిపుల్ ఐటీ కి విద్యార్థులు ఎంపిక అవుతూనే ఉన్నారు. 2015లో ఆరుగురు, 2016లో 12 మంది, 2017లో 8 మంది, 2019లో ఏడుగురు 2021-2022 లో 7 , 2022 -2023 లో 9, 2023 -2024 లో 7, 2024- 2025 లో 6 మంది విద్యార్థులు ఎంపికయ్యారు పాఠశాలలో ప్రతిభ అవార్డు కూడా ఎంపిక అయ్యారు 2016లో జిల్లాలో ఉత్తమ పాఠశాలగా హిమకుంట్ల హై స్కూల్ అవార్డు పొందింది.

దాతల సహకారంతో

ప్రతి ఏటా మా పాఠశాల నుంచి దాతల సహకారంతో అంతర్జాతీయ విద్య యాత్రకు పరీక్షలు నిర్వహించి పరీక్షల్లో నెగ్గిన వారికి స్థానిక ఎక్స్ జడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,వాళ్ల స్నేహితులతో విహార యాత్రకు ఏ ఖర్చు సహకరిస్తారు. ఈసారి మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అవకాశం కల్పించాలని ప్రతి పాఠశాల నుంచి ఒక విద్యార్థి అవకాశం వచ్చేటట్లు పరీక్ష నిర్వహించారు పరీక్షలలో 18 మంది విద్యార్థులు ఎంపికయ్యారు విహారయాత్రగా అయ్యే ఖర్చు ఒక్కొక్కరికి 40 వేల రూపాయలు వారు అందిస్తున్నారు. అంతేకాకుండా ఈ సంవత్సరం బాలల వసతి గృహానికి సుమారు 10 లక్షల ఖర్చు వెచ్చించారు.

గణితం పై ప్రత్యేక శ్రద్ధ

విద్యార్థులకు సహజంగా గణితంపై భయాన్ని తొలగించేలా బోధిస్తున్నాం అర్థమయ్యే రీతిలో బోధన వెనుకబడిన విద్యార్థుల పట్టు సాధించేలా తయారు చేస్తున్నాం 2024లో 16 మందికి గణితంలో 100కు 100% సాధించారు ఈ సంవత్సరం 2025 లో ఒకరికి వచ్చాయి గణితంలో రాణించడం చాలా సంతోషంగా ఉంది.

నాగమల్లేశ్వర్ రెడ్డి గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు.

సమిష్టి కృషితో విజయం

ఇప్పటినుంచే విద్యార్థులకు ఉదయం సాయంకాల వేళలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఈసారి త్రిబుల్ ఐటీ లో ఎక్కువ శాతం ఆ పాఠశాల నుంచి ఎంపికై ఎందుకు కసరత్తు చేస్తున్నాం. సిబ్బంది సమిష్టి కృషి తో పాఠశాలకు మంచి పేరు వచ్చింది. విద్యార్థులకు చదువుపై శ్రద్ధ నఉండడంతో ఎక్కువ శాతం త్రిబుల్ ఐటీ సీట్లు సాధిస్తున్నారు. గ్రామస్తుల సహకారం, ప్రణాళికతో హిమకుంట్ల హై స్కూల్ మంచి ఉత్తమ విద్యార్థులను తయారుచేయగలడం సంతోషంగా ఉంది. ఈ సంవత్సరం బాలురకు హాస్టల్ వసతి కూడా కలదు. కానీ ఈ సంవత్సరం తగినంత సిబ్బంది లేరు సిబ్బందిని ఏర్పాటు చేస్తే మరింత ఫలితాలు సాధించేందుకు వీలుగా ఉంటుంది ఉన్నతాధికారుల స్పందించి మా పాఠశాలకు సిబ్బందిని నియమించాలి

వై. కృష్ణవేణి ప్రధానోపాధ్యాయులు.

నిస్వార్థ నాయకుడు ఎద్దుల ఈశ్వర్‌రెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ పట్టణంలోని స్థానిక జే వి భవనం సిపిఐ కార్యాలయంలో బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో కడప తొలి ఎంపి నాలుగు సార్లు కడప ఎంపీగా, ఒకసారి పట్టబద్రుల ఎమ్మెల్సీగా, కడప ఎయిర్ పోర్ట్, ఆకాశవాణి, మైలవరం డ్యాం, జిల్లా కేంద్ర గ్రంథాలయం, ఎర్రగుంట్ల సిమెంట్ కర్మాగారాల, స్థాపనకు కృషి చేసిన మహనీయుడు కామ్రేడ్ ఈశ్వర్ రెడ్డి 39వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ. ప్రజలే ధ్యాసగా అభివృద్దే శ్వాసగా నమ్ముకున్న సిద్ధాంతాలతో కడ వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా శ్రమజీవులు అభ్యున్నతికై జీవితాన్ని ధారపోసిన మహా మనిషి అన్నారు. ప్రజా గొంతుకగా నిలిచిన కమ్యూనిస్టు నాయకుడు ప్రజాసేవకై తపించిన హృదయం ప్రజోద్య మాల్లో ప్రజ్వరిల్లిన తేజం మహో న్నత వ్యక్తిత్వ శిఖరం కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అని పేర్కొ న్నారు. స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించి పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్య కర్తగా నాయకునిగా ప్రజాభి మానం చూరగొన్నారన్నారు. ప్రజాసేవే జీవిత లక్ష్యంగా 600 ఎకరాల సొంత భూమిని పేద ప్రజలకు పంచి ప్రజాపక్ష పాతిగా పేరుగాంచిన ఈశ్వర్ రెడ్డి పేరును గండికోట రిజర్వాయర్‌కు అప్పటికి ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పెట్టడం జరిగిందన్నారు. జీతాన్ని సైతం పార్టీ అభివృద్ధికి అందించిన త్యాగశీలి జీవితం నేటి రాజకీయ నాయకులకు యువతకు ఆదర్శమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగే వెంకట రమణ.పివి రమణ. పెంచలయ్య నాగేష్. పట్టణ నాయకులు నాగరాజు మునిరత్నం నాగసుబ్బయ్య మహిళా సంఘం నాయకులు సలోని తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ నిబద్ధతకు నిలువెత్తు సాక్ష్యం ఎద్దుల ఈశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర- కడప: నమ్మిన సిద్ధాంతాల కోసం యావదాస్తీని త్యాగం చేసి ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేసిన నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మూలే వెంకట సుబ్బారెడ్డి అన్నారు ఆదివారం నాడు ఈశ్వర్ రెడ్డి 39 వ వర్ధంతి సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని పాత బస్టాండ్ ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈశ్వర్ రెడ్డి 1936లో తన తోటి యువకులతో కలిసి మిత్రమండలిని స్థాపించి. అనంతపురంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న తరుణంలో రమణ మహర్షి బోధనలకు ప్రభావితమై సామాన్య వ్యక్తిగా తోటి యువకులతో కలిసి తన బాటలు వేశారన్నారు.1939 లో జమ్మలమడుగు తాలూకా పాలూరులో మొదటి జిల్లా రైతు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎద్దుల ఈశ్వర్ రెడ్డి ఎం సంజీవరెడ్డి నిర్వహించారని వారన్నారు. 1947 అక్టోబర్ 17న పులివెందులలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ కడప జిల్లా ప్రధమ మహాసభలు హాజరై జిల్లా మొదటి కార్యవర్గ సభ్యులు గా ఎన్నికయ్యారు అన్నారు 1952 నుంచి 1977 వరకు నాలుగు పర్యాయాలు కడప జిల్లా ఎంపీగా ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసిన ఘనత ఆయనదేనన్నారు 600 ఎకరాల భూమిని అప్పలంగా పేదల అభ్యున్నతి కోసం ఖర్చు చేసిన వ్యక్తి ఈశ్వర్ రెడ్డి గారిని ఆయనను కొనియాడారు. ఈశ్వర్ రెడ్డి ఏనాడు స్వార్థం కోసం గాని కుటుంబాల కోసం గాని పనిచేసిన దాఖలాలు లేవని. కడప పార్లమెంటు సభ్యుడుగా ఈశ్వర్ రెడ్డి కడప జిల్లా అభివృద్ధి కోసం కృషి చేశారని.. కడప జిల్లా అభివృద్ధి కోసం ఎంతో పాటుపడిన వ్యక్తి అని వారన్నారు కమ్యూనిస్టు పార్టీ రైతు సంఘం నిర్వహించిన పోరాటాల ఫలితంగా గండికోట ప్రాజెక్టుకు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి పేరును పెట్టారు 1986 ఆగస్టు 3న ఎద్దుల ఈశ్వర్ రెడ్డి తుది శ్వాస విడిచారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ పట్టణ కార్యదర్శి రాంప్రసాద్ నియోజకవర్గ కోశాధికారి మనోహర్ బాబు మైలవరం మండల కార్యదర్శి కృష్ణ చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చాంద్బాషా సిపిఐ నాయకులు నాగేంద్ర మునిరెడ్డి మధు గురు స్వామి సుబ్బన్న ఆటో యూనియన్ నాయకులు విజయ్ ఈశ్వర్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ రాజకీయాలను ప్రక్షాళన చేయడానికి యువత రాజకీయాల్లోకి రావాలి

ఎద్దుల ఈశ్వర్ రెడ్డి 39 వ వర్ధంతిలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : దోపిడీ రాజకీయాలను ప్రక్షాళన చేయడానికి యువత రాజకీయాల్లోకి రావాలని సీపీఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక ఎర్రముక్కపల్లి సర్కిల్ వద్ద అమరజీవి కీర్తిశేషులు కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి 39వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్ర మాట్లాడుతూ అసత్యపు ప్రచారాన్ని అతికినట్టు చెబుతూ సంపద సృష్టిలో భాగస్వా మ్యం అయ్యే వర్గాలను రాజకీయాలకు దూరం చేసే నీతిమాలిన రాజకీయాలను ప్రక్షాళన చేయడానికి యువత ముందుకు రావాలని అందుకు కమ్యూనిస్టు పార్టీ సమరసిల పోరాటాలు వేదిక కావాలన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం యావదాస్తిని త్యాగం చేసి ప్రజా శ్రేయస్సు కోసం అహరహం కృషిచేసిన నిస్వార్థ ప్రజా సేవకుడు కడప జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన కీర్తిశేషులు కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అని అన్నారు. ప్రస్తుత రాజకీయాలలో అధికారమే పరమావధిగా భావించే పాలక పార్టీల నుండి పోటీ చేసే అభ్యర్థులు ఒకరికి మించి ఒకరు కోట్ల రూపాయలు కుమ్మరించి డబ్బు, మద్యం పంపకాలు చేసి ఓట్లు కొనగలిగే వారికే సీట్లు అన్న చందంగా వుందన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజా ప్రయోజనాల కంటే వ్యక్తి గత ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రాజకీయాలను ప్రక్షాళన చేసే విధంగా ప్రజల అభ్యున్నతికోసం రాజకీయాలే ఆయువు పట్టు అన్న రీతిలో చిన్నతనం నుండే దోపిడీ లేని సమాజానికి మార్గం చూపే కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితుడై అనేక పోరాటాలు చేసి, నిర్బంధాలు,అరెస్టులు,జైళ్లు లెక్క చేయకుండా ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి అణగారిన వర్గాలకు అండగా నిలిచి నాలుగు పర్యాయాలు యం.పిగా, ఎమ్మెల్సీగా పని చేసిన కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి జనం కోసం, జిల్లా అభివృద్ధికి కృషిచేసిన ఆయన నేటి యువతరానికి, నీతివంతమైన రాజకీయాలకు ఆదర్శం కావాలి అన్నారు. పాలక ప్రభుత్వ విధానాలు ఉన్నవాడికి లేని వాడికి అంతరాన్ని పెంచి, మనుషుల మధ్య మత విద్వేషాలు చొప్పించి, ప్రశ్నించే వారిని అనచివేసి, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేసి, రాజ్యాంగాన్ని సమూల మార్పులు చేసి సనాతన ధర్మం పేరుతో తిరోగమన విధానాలు అమలు చేస్తూ ఫెడరల్ స్ఫూర్తిని మంట కలుపుతూ, స్వతంత్ర సంస్థలను రాజకీయ ప్రయోజనాలకు వినియోగిస్తూ అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తూ ప్రాంతాల మధ్య కులాల మధ్య మతాల మధ్య తగులు పెట్టి సమగ్ర అభివృద్ధికి, సమైక్యతకు తిలోదకాలిస్తూ నిరంకుశ పాలన సాగుతుందన్నారు. ఎద్దులేష్ రెడ్డి స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా అవకాశవాద, మతతత్వ, కార్పొరేట్ రాజకీయాలకు సమాధి కట్టి శ్రమజీవుల అభ్యున్నతికి సమైక్యత సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి,సీనియర్ నాయకులు చెన్నకేశవరెడ్డి, నాగార్జున రెడ్డి నగర కార్యదర్శి యన్. వెంకట శివ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం,వేణుగోపాల్, కేసి బాదుల్లా, మద్దిలేటి అఖిలపక్ష పార్టీల ప్రజాసంఘాల నాయకులు మనోహర్ రెడ్డి, సావంత్ సుధాకర్, సి ఆర్ వి ప్రసాద్, శ్రీకృష్ణ, డబ్ల్యూ రాము, బందెల ఓబయ్య, ఫణి రాజు, రామ్మోహన్ రెడ్డి,డిఎం ఓబులేసు, రామకృష్ణ, లింగమూర్తి, బ్రహ్మం, మల్లికార్జున , మునయ్య,భాగ్యలక్ష్మి, నారాయణ, నాగిరెడ్డి, శివ నాగేంద్ర,శీను, పెంచలయ్య, రామకృష్ణారెడ్డి, మల్లికార్జున రెడ్డి, పకీరప్ప, యేసు రత్నం, బాలచంద్ర నాయుడు, ఓబులయ్య, నాగార్జున, ప్రదీప్, కృష్ణ, చంద్రపాల్, అజయ్, వెంకటాద్రి,నరేష్, మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బోయకొండమ్మకి ప్రతేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఎదురుగా అక్కంపల్లి జగనన్న కాలనీలో ఆదివారం శ్రీ బోయకొండమ్మకు భక్తితో వేద పండితులు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి శైవాగమ వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదివారం ఉదయం వేద పారాయణం, జలాదివాస షోడ షోపచారపూజలు లక్ష్మీదుర్గ చండీహోమములు, మంగళహారతి, సాయంత్రం 4 గంటలకు అమ్మవారి గ్రామోత్సవం మూలమంత్ర హోమములు, రాత్రి అమ్మవారికి ధాన్య దివానము సయ్యా దివానము పుష్ప దివాసనంనారికేశ కుష్మ దంబలి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చెత్త పన్ను వసూలులో అధికారులు బలి..అసలు దోసులెవరు? :పాక సురేష్ కుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విధులనుండి తచెత్త పన్ను వసూలు లో క్రింది అధికారులను మాత్రమే బాధ్యులను చేశారు. అసలు దోసులు ఎవరు. వారిపై చర్యలు తీసుకోవాలని వైసీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి 47 వా డివిజన్ కార్పొరేటర్ పాక సురేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. మొత్తం వ్యవహారం అడిషనల్ కమిషనర్ ఆధ్వర్యంలో నడిచిందని ఆయనను విధులనడి తప్పించి విచారణ జరిపితే నిజా నిజాలు బయటపడ తాయని లేని పక్షంలో అమాయకులు భలేవుతున్నారని ఆయన అన్నారు. చెత్త పన్ను వసూలు చేయడం మొదలు పెట్టినప్పుడు కనీసం పాలకవర్గం అనుమతి తీసుకోలేదు అని అప్పటి పాలకవర్గం సభ్యులు అయిన మేము ప్రెస్ మీట్ పెట్టి వసూలు చేయ కూడదు ఒక వేల చేసిన 50 రూపాయలు మాత్రమే వసూలు చేయాలి అని తీర్మానము చేసి ప్రభుత్వానికి పంపామనీ తెలిపారు. తరువాత కూటమి ప్రభుత్వం చెత్త పన్ను రద్దు చేస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రద్దు చేసింది కానీ దానికి సంబంధించిన ఉత్తరువులు చాలా రోజులకు ఇవడం జరిగింది. కానీ దానికి ప్రత్యామ్నాయాన్ని మాత్రం ప్రభుత్వం ప్రకటించలేదన్నారు. ఇప్పుడు ఈ చెత్త పన్ను వసూలు చేయడం లో జరిగిన అవకతవకలు అన్నీ అప్పుడు ఇంచార్జ్ కమిషనర్ ఇప్పటి అడిసినల్ కమిషనర్ ఆధ్వర్యములో జరిగినదన్నారు. ఎందుకంటే శానిటేషన్ మొత్తం అడిసినల్ కమిషనర్ ఆధ్వర్యం లోనే జరిగింది. అడిషనల్ కమిషనర్ తను చుట్టూ తనకు కావలిసిన వాళ్ళను నియమించుకొని ఈ వసూళ్లు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో కలెక్టర్ వెంటనే స్పందించి 2022 అప్పటి నుండి శానిటేషన్ బాధ్యతలు నిర్వహిస్తూ పాలకవర్గాన్ని ఉన్నత అధికారులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నా అధికారి అయినటువంటి అడిషనల్ కమిషనర్ తొలగించాలని డిమాండ్చేశారు. లేకుంటే రేపు వైయస్సార్ సిపి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు.

అబ్బవరం కొత్తపల్లె ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్యను తీర్చిన మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి మండలం అబ్బవరం గ్రామం, కొత్తపల్లిలో కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరు వేయించి, ఆదివారం నూతన మోటార్ మీటర్ నొక్కి గ్రామ ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సమస్యను తీర్చినారు. ఈ సందర్భంగా గ్రామస్తులు త్రాగునీటి సమస్య తీర్చినందుకు మంత్రివర్యులను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

రాయల్ఓక్ బ్రాండు ఫర్నీచర్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :రాయల్ ఓక్ బ్రాండ్ ఫర్నిచర్ స్టోర్ ను కేఎస్ఆర్ఎం కళాశాల ఎండి డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం బిల్టప్ సర్కిల్ వద్ద సుమారు 19,000 చదరపు అడుగుల విస్తీర్ణం లో అద్భుతమైన భారతదేశంలోని ప్రముఖ బ్రాండు రాయల్ఓక్ ఫర్నీచర్ స్టోర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాయల్ఓక్ బ్రాండుకు గొప్ప ఆదరణ ఉందని చెప్పారు. కడప పరిసర ప్రాంత ప్రజలకు వారి ఫర్నీచర్ అవసరాలకు చక్కని పరిష్కారాలను చూపిస్తుందని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక స్టోర్ ఆవిష్కరణ కార్యక్రమంనకు రాయల్ఓక్ ఇన్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ సుబ్రహ్మణ్యం, మేనేజింగ్ డైరక్టర్ మదన్ సుబ్రహ్మణ్యం, కిరణ్ చబారియా, తమ్మయ్య కొటేరా, వినోద్, ఆంధ్ర, తెలంగాణా రాయల్ఓక్ హెడ్, ఫ్రాంచైజీ యజమానులు నాని, మోనికా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సువిశాలమైన రాయల్ఓక్ బ్రాండు స్టోర్ లో ఇంటిని అందంగా, విలాసవంతంగా, గొప్పగా ప్రతిబింబించు విధంగా, కార్యాలయాలకు అవసరమైన అన్ని రకాల లివింగ్ రూమ్, డైనింగ్ హోల్, బెడ్ రూమ్, కిచెన్ రూమ్, వెలుపల వేసుకునే ఫర్నీచర్, ఆఫీసు ఫర్నీచర్ మొదలైనవి ఇప్పుడు కడప పరిసర ప్రాంతాల వారికి ఆకర్షనీయమైన ధరలలో లభిస్తాయని పేర్కొన్నారు. వారి ఫర్నీచర్ కలలను సాకారం చేస్తుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా మా బ్రాండు స్టోర్స్ విస్తరించు ప్రణాళికలో భాగంగానే ఈ కడప స్టోర్ ప్రారంభించామని చెప్పారు. రాయల్ఓక్ ఎల్లప్పుడూ నాణ్యమైన ఉత్తమ ఫర్నీచర్ అందించుటలో ముందునిలుస్తుందన్నారు.

ఈ రాయల్ఓక్ స్టోర్ ను అందంగా రూపుదిద్దటమే కాక ఇక్కడ కంట్రీ కలెక్షన్, ఫర్నీచర్ తోపాటు అమెరికా, ఇటలీ, మలేషియా వంటి దేశాలను తెచ్చిన అత్యున్నత నాణ్యమైన ఫర్నీచర్ రకాలను అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

మట్టిలో మాణిక్యాలు కెజిబివి విద్యార్థులు..డిప్యూటీ డైరెక్టర్ సి. దేవరాజు

విశాలాంధ్ర-కడప : కడప నగరంలో ని గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీలో కడప గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ దార్ల రూత్ ఆరోగ్య మేరి అధ్యక్షతన జరిగిన తొమ్మిది జిల్లాల నుండి వచ్చిన కెజిబివి లల్లో పని చేయుచున్న ఫిజిక్స్, కెమిస్ట్రీ ఉపాధ్యాయులకు ఏడవ తేదీ వరకు ఐదు రోజులు పాటు నిర్వహిస్తున్న గుర్తింపు శిక్షణ తరగతుల ప్రారంభ సమావేశానికి రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ సి దేవరాజు హాజరై తన అమూల్యమైన సందేశాన్ని, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ కెజిబివిలలో చదువుతున్న విద్యార్థులు మట్టిలో మాణిక్యాల లాంటి వారు అన్నారు. వారికి సేవ చేయడం మన అదృష్టమన్నారు. ప్రతి కెజిబివిలో పని చేసే ఉపాధ్యాయులు ఈ లోకంలో దేవతలతో సమానం. వెనక పడడం అంటే రెండు రకాలు ఒకటి చదువులో వెనకబడడం రెండు ఆర్థికంగా వెనుకబడడం ఇలా వెనుకబడిన విద్యార్థులకు ఒక గైడ్ గా, ఒక కౌన్సిలర్ గా, ఒక తల్లిగా, ఒక తండ్రిగా, కెరీర్ గైడెన్స్, సర్వము ఉపాధ్యాయులే ఆ పాత్రలు పోషించి వారిని ఉన్నత స్థితికి తీసుకుపోయే ఒక నిచ్చెన లాంటి వాళ్లు ఉపాధ్యాయులు. చదువులో వెనకబడిన వారిని ప్రోత్సహించి వారికి విద్యా బుద్ధులు నేర్పించి ఉన్నత స్థితికి తీసుకొని వచ్చే వారే నిజమైనటువంటి ఉపాధ్యాయ దేవతలు అన్నారు. ఈ శిక్షణా తరగతుల ద్వారా మరుగైన విద్యా ప్రమాణాలను, విద్యా నైపుణ్యాలను నేర్చుకొని పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కడప వారు శ్రీ ఏ నిత్యానంద రాజులు మాట్లాడుతూ చక్కటి సౌకర్యాలతో ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని ఈ శిక్షణా తరగతుల ద్వారా మరికొన్ని కొత్త విషయాలను నేర్చుకుని మీ తరగతి గదులలో నీ వినియోగించి విద్యార్థులకు మరి కాస్త బూస్ట్ ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప సెక్టోరియల్ అధికారులు వై వీరేంద్రరావు ఏ ఎం ఓ, యస్ ప్రేమ కుమారి ఆఫీస్ సూపర్నిడెంట్ ,ఎస్ సంజీవరెడ్డి ఏఎస్ఓ. 21 మంది రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. కడప సమగ్ర శిక్ష ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీకి ఆహ్వానం

విశాలాంధ్ర- పీలేరు పీలేరు మండలం కాకులారం పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో ఈ ఏడాది 2025 -26 నమిగిలి ఉన్న 126 సీట్ల భర్తీకి విద్యార్థులు దరఖాస్తులు చేయుటకు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ కరుణ తెలిపారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ ఇందులో ఐదవ తరగతికి 47 ఎస్సీ సీట్లు,ఆరో తరగతికి ఎనిమిది ఎస్సీ 1 ఎస్టీ సీట్లు, ఏడవ తరగతికి 17 ఎస్సీ సీట్లు, 9వ తరగతికి 8 ఎస్సీ సీట్లు,ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ గాను 42 ఎస్సీ,ఎస్టీ 1, ఓసి 1 సీట్లు ఉన్నట్లు వెల్లడించారు విద్యార్థి ఆధార్ కుల ధృవీకరణ పత్రం చరవాణి నంబర్ తో సహ పాఠశాల నందు నేరుగా సంప్రదించవచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలి

బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడం రాజశేఖర్

విశాలాంధ్ర-మదనపల్లె: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల కు ప్రాధాన్యత ఇవ్వాలని, దాంతోపాటు బీసీల జనాభా దామాషా ప్రకారం ఆయా రాజకీయ పార్టీలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి టికెట్లను కేటాయించాలని బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడం రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ బీసీ హక్కుల సాధనకు తాము ఎన్నో ఏళ్లుగా పోరాటాలు సాగిస్తూ ఉన్నామన్నారు. తమ పోరాట ఫలితంగా బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారందరూ ఏకతాటిపై వచ్చి తమ సత్తాను చాటుతున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీసీలు సత్తా చాటి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఇందుకోసం కమిటీ నియమిస్తున్నట్లు తెలిపారు. బీసీల కు ఎలాంటి సమస్యలు వచ్చినా, ఏ ఇబ్బందులు తలెత్తినా తమ సంస్థ ముందుండి పోరాడుతుందని హామీ ఇచ్చారు. అనంతరం బిసి కమిటీలను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు.

ఎంపీకి బెయిల్ మంజూరు కావాలని నాయకుల పూజాలు

విశాలాంధ్ర- పీలేరు: ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని వైసీపీ నాయకుల పూజాలు నిర్వహించినట్లు వైసీపీ నాయకులు తెలిపారు.కె వి పల్లి మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన వడ్డీ పల్లి నందు రామ్మోహన్ ఆధ్వర్యం లో నల్లగంగమ్మ గుడి నందు ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని ,కడిగిన ముత్యం వలె బయటకు రావాలని 70 కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నాగేశ్వర,భాస్కర్,ఈశ్వరయ్య,మురలి, చంద్రబాబు, సాయి, ఇక్బాల్, పవన్, మణి,మస్తాన్, కాలు, రమేష్, వెంకట రమణ,ప్రతాప్, రామయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో నల్ల గంగమ్మ తల్లి

విశాలాంధ్ర-సంబేపల్లె: దేవరాయ నల్ల గంగమ్మ తల్లి ఆదివారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు బ్యాండ్ మేళాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు అధికారులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

అధునాతన సౌకర్యాలతో కూడిన జీకే నేచర్ వ్యాలీ ప్రారంభం

ఒక్కో ప్లాటును సుమారు ఐదు కుంటలుగా విభజించి కొనుగోలుదారులకు అందు బాటులో - ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు

విశాలాంధ్ర- మదనపల్లె: అన్నమయ్య జిల్లా, మదనపల్లె పుంగనూరు జాతీయ రహదారికి నూతనంగా ఏర్పాటుచేసిన నేచర్ వ్యాలీ (జీకే ఎస్టేట్) ఆహ్లాదకర ప్రదేశంలో 45 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతంగా రూపుదిద్దుకున్న ఈ నేచర్ వ్యాలీని ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేచర్ వ్యాలీలో ఉన్న అద్భుత సౌకర్యాలు పుంగనూరు రోడ్డుకు అతి సమీపంలో ఉన్న నేచర్ వ్యాలీలో పలు సౌకర్యాలు ఉన్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారి ప్రారంభం నుండి 50 అడుగుల రోడ్లు రెండు వైపులా ఉన్నాయి. వెంచరులోకి ప్రారంభం కాగానే సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసి, ముఖ ద్వారాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారు. ముఖద్వారం నుండి ప్లాట్లు ఉన్న ప్రతిచోటకు విశాలమైన సీసీ రోడ్లను ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి లైటింగ్ కల్పించారు. వెంచర్ లో ఉన్న మామిడి, కానుగ చెట్లుతో పాటు పలు రకాల మొక్కలు, పూలచెట్లు ఉన్నాయి. సుమారు 5 కుంటల స్థలాల్లో ప్లాట్లను అందుబాటులోకి ఉంచారు. ఈ స్థలంలో రెండు కుంటల్లో మాత్రమే నివాస గృహం. ఫామ్ హౌస్, గెస్ట్ హౌస్ వంటి గృహాలను నిర్మించుకునే విధంగా నిర్ణయించారు. గృహాన్ని నిర్మించు కున్న తర్వాత మిగిలి ఉన్న చెట్లను తొలగించ చకుండా ఉండేలా చర్యలు తీసుకున్నారు. మిగిలిన మూడు కుంటల స్థలంలో వారికి నచ్చిన విధంగా పూల తోటలు, గార్డెన్, వాకింగ్ ట్రాక్, చిన్నపిల్లలు ఆడుకునే ఆటో వస్తువులు, జిమ్ చేసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇక్కడ స్విమ్మింగ్ పూల్, క్రీడా మైదానం, క్యాంప్ ఫైర్,పిల్లల ఆట స్థలం, లేక్ బోటింగ్, మినీ బార్,క్లబ్,వాటర్ బాడీ, పార్క్ టెంపుల్, ఇంటర్నేషనల్ స్కూల్, కమ్యూనిటీ హాల్, హాస్పిటల్ వంటి సౌకర్యాలను అందు బాటు లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరో ఏడాదిలోనే వెంచర్లో అన్ని ప్లాట్లను అమ్మివేసి పలు సౌకర్యాలను కల్పించనున్నారు. ముందుగా వెంచర్ యజమానులు గోపాలరెడ్డి, టి. కృష్ణప్ప నాయుడు (టిఏవెన్) కుటుంబీకులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుంగనూరు జాతీయ రహదారి నుండి 50 అడుగుల రహదారిని ఏర్పాటు చేసి, వెంచర్ చుట్టూ ఎత్తయిన ప్రహరీ గోడను ఏర్పాటు చేశామన్నారు. బెంగళూరు లాంటి మహానగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎన్నో ఏళ్ల అనుభవం ఉందన్నారు. అయితే నేచర్ వ్యాలీ ప్రత్యేకమైన వెంచర్. ఒక్కసారి పుంగనూరు రోడ్డులోని అతి సమీపంలో ఉన్న నేచర్ వ్యాలీని సందర్శించి, నచ్చితే ఇక్కడ ప్లాటును కొనుగోలు చేయాలన్నారు. పట్టణాల్లో రోజు రోజుకీ ట్రాఫిక్ పెరిగిపోతుందని, కాలుష్యం, సౌండ్, ఇరుకైన సందుల్లో నివాసం ఉండేవారు అనారోగ్యాలకు గురువుతున్నారు. ఎలాంటి ట్రాఫిక్, శబ్ద కాలుష్యం లేకుండా పచ్చని చెట్ల మధ్యన వెంచరును అందుబాటులోకి తెచ్చామని, ఇప్పుడు న్న ధరలను పక్కన పెట్టి కొనుగోలుదారునికి ఇబ్బంది లేకుండా రేటును తగ్గించి స్థలాలను అమ్ముతున్నామన్నారు. ఈ అవకాశాన్ని మదనపల్లి నియోజకవర్గం మరియు అన్నమయ్య జిల్లా ప్లాట్స్ కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో పీలేరు ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి, జనసేన నాయకులు రాందాస్ చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శివరాం, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, వినియోగదారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ హామీలలో మరో ముందడుగు

సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నాం

పీలేరు టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు స్ప్లెండర్ మల్లి

విశాలాంధ్ర- పీలేరు :కూటమి ప్రభుత్వ హామీలలో మరో ముందడుగు వేసి -అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేసిన రాష్ట్ర ప్రభుత్వం. అమలు చేసిందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలన్ని ఒక్కటిగా నెరవేరుస్తున్నామని, ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీ అమలు జరుగుతుందనిపీలేరు టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు మల్లికార్జున (స్ప్లెండర్ మల్లి) అన్నారు. టీడీపీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, ప్రత్యేక స్థానంఉంటుందని అన్నారు. పీలేరు నియోజకవర్గంలో కీలకమైన పదవులన్నీ టీడీపీ కార్యకర్తలను గుర్తించి ఇవ్వడం జరుగుతున్నదని ఇందుకు పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నిదర్శనమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేతుల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపించడం జరుగుతున్నదని తెలిపారు. గత వైసిపి పాలకుల వల్ల రాష్ట్రం అధోగతిపాలై అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. ముఖ్యమంత్రి రైతు కుటుంబం నుంచి వచ్చిన వారే వారికి రైతుల కష్టాలు కన్నీళ్లు తెలుసు... వారి కష్టాలలో అండదండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెలిపారు వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని రైతులను నట్టేట ముంచిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అన్నదాతల కళ్లల్లో సంతోషం... వారి కుటుంబాల్లో ఆనందమే ప్రభుత్వానికి ఆశీర్వచనంగా పాలను కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతుల కష్టాలను గుర్తెరిగి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వమని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. న్యాయ పరిపాలన,అభివృద్ధి, సంక్షేమ%శీ% ఒక్క టీడీపీతోనే సాధ్యమని తెలిపారు.

మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలి

పెద్ద దర్గాలో ప్రార్థనలు చేసిన మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటి: ఇటీవల అక్రమంగా అరెస్ట్ కాబడిన రాజంపేట పార్లమెంట్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి త్వరగా బెయిల్ మంజూరు కావాలని కడప అమీన్ పీర్ పెద్ద దర్గా నందు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరూన్ బాషా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబంపై కూటమి ప్రభుత్వం కక్షగట్టి అక్రమ కేసులు బనాయించి ఎటువంటి ఆధారాలు లేకుండా మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని ఆరోపించారు. మిథున్ రెడ్డికి ప్రజల ఆదరభిమానాలు ఉన్నంతవరకు ఇలాంటి కేసులు ఎన్ని బనాయించిన భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రజల ఆదరాభిమానాలు, అల్లా ఆశీస్సులు ఎల్లవేళల వారికి వారి కుటుంబానికి ఉండాలని ఈ రోజు కడపలోని అమీన్ పీర పెద్ద దర్గాలో ప్రార్థనలు నిర్వహించినట్లు వారు తెలియజేశారు. వారి వెంట కౌన్సిలర్ షబ్బీర్, అసద్, జబీల్లా, బేపారి అసద్ ఖాన్, ఫైజాన్, అబ్దుల్లా, ఆరీఫ్, నిసార్, సమీర్, అయ్యాజ్, అబ్దుల్లా, జావీద్, జమీర్, జియాల్లా,అఫ్రిద్, అర్షద్ లు పాల్గొన్నారు

ఉప ఎన్నిక ప్రచారం మొదలుపెట్టిన టిడిపి అభ్యర్థి లతా రెడ్డి

విశాలాంధ్ర - పులివెందుల : పులివెందుల మండలంలో జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారాన్ని ప్రారంభించిన టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి మొదలుపెట్టారు. ఆదివారం పులివెందుల మండలంలోని అచ్చవెల్లి గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కానేపల్లి,అచ్చవెల్లి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, ప్రభుత్వ విప్ జమ్ములమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ,పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి,గార్లతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని పులివెందుల జడ్పీటీసీ టిడిపి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నన్ను గెలిపిస్తాయని కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నదని పులివెందుల మండల ప్రజల నుంచి అనూహ్య స్పందన కూడ మాకు లభిస్తుంది అని తెలియజేసారు..పులివెందుల మండలంలోని అచ్చవెల్లి పంచాయతీలోని ఉప్పరాంపల్లిగ్రామంలో రామాంజనేయులు, సుబ్బారా యుడు, జె.నరేంద్ర,జయరాజు, ప్రసాదు, గంగాధర్,చిన్న గంగాధర్, బాబు.రామకృష్ణ 10 కుటుంబాలు కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, పులి వెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.

ప్రభుత్వ ఉత్తర్వులు దహనం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సంయుక్త కార్యదర్శి బత్తల పీటర్ జీ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ప్రొద్దుటూరులో ఉత్తర్వుల ప్రతులను దహనం చేశారు. ఇది ప్రజాస్వామ్య వ్యతిరేకమని, నియంతృత్వ ధోరణులకు నిదర్శనమని ఆయన అన్నారు. ఉత్తర్వులను ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని పీటర్ హెచ్చరించారు.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లె మండలం టౌన్‌లో నలంద హైస్కూల్‌లో జరిగిన మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో అధ్యక్షులు డాక్టర్ షఫినాయక్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ముఖ్య అతిధులుగా ఛైర్మెన్ బాలసుబ్రహ్మణ్యం, కేంద్ర కమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్, హస్పిటల్ కో ఛైర్మెన్ కె.వెంకట్రామ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 115 మండలాల్లో మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పలు సేవా కార్యక్రమాలు చేస్తుండడంతో పాటు ప్రతి మండలంలో పేద ప్రజలకు అందుబాటులో బాడీఫ్రిజర్ బాక్స్, శాంతి రథాలు అనేక సేవా కార్యక్రమాలు ఉచితంగా చేస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఏఎస్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవత స్వచ్ఛంధ సంస్థ సభ్యులు వారి విలువైన సమయాన్ని వెచ్చించి కరోనా కష్ట కాలంలో పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. అంతేకాకుండా భవిష్యత్తు లో కూడా ఈ సంస్థ మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గంగా అధ్యక్షులు టి.ఉమాపతిరెడ్డి, ఉపాధ్యక్షులు కె.పక్కీరయ్య, కార్యదర్శిగా వీర నాగిరెడ్డి, కోశాధికారిగా పి.రవిశంకర్, జాయింట్ సెక్రటరీగా ఎల్.ఓబులేసు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బోనాల ధనుంజయ, డాక్టర్ రెడ్డయ్య, శ్రీనివాసులు, పసుపులేటి ఆంజనేయులు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఉమాపతిరెడ్డి మాట్లాడుతూ మానవతా సేవలు అన్ని విధాలా అందరి సహకారంతో అభాగ్యులకు అందిస్తామన్నారు. నిరుపేద విద్యార్థి జి.వెంకటరమణకు రూ.20,000 మానవతా ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆర్.శివయ్య, రవిశంకర్ రెడ్డి, మానవతా సభ్యులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో లోకేష్ కొణిదెల పనితీరు భేష్

- పుట్టినరోజు వేళ కొనియాడిన ఆ పార్టీ నాయకులు

విశాలాంధ్ర- మదనపల్లె : తెలుగుదేశం పార్టీలో లోకేష్ కొణిదెల పనితీరు అద్భుతమని ఆ పార్టీ నాయకులు ప్రశంసించారు.ఆదివారం లోకేష్ కొణిదెల పుట్టినరోజు వేడుకలు ఆర్ అండ్ బి బంగ్లా,శ్రీదేవి గార్డెన్స్ నందు పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా జరిగాయి.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టిడిపి ఎన్నారై విభాగాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించారని,మంత్రి నారా లోకేష్ బాబు ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి,కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ ముందుండే లోకేష్ కొణిదెల ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం లోకేష్ కొణిదెల మాట్లాడుతూ తనపై అభిమానంతో పుట్టినరోజు వేడుకలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్,మదనపల్లె 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),రాటకొండ మధుబాబు,పెరవలి నవీన్,రాజేష్ రాటకొండ,వంశీ (శ్రీ నరసింహ,మహేష్ రాటకొండ,నిరంజన్ నాని,నాదెండ్ల అరుణ్ తేజ,శ్రీనాథ్ రెడ్డి,దేవా రమేష్,సుబ్రహ్మణ్యం రెడ్డి,అయూబ్ బాషా,పూసా మోహన్ రెడ్డి,రాజారెడ్డి,రామ్మూర్తి,ప్రభాకర్,హోటల్ శంకర,గగన్,దొరస్వామి నాయుడు, నిస్సార్,ప్రవీణ్ రాయల్,సికిందర్,కాశీ శ్రీరామ్ వాల్మీకి,సైదు,బావాజన్,ముద్దుకృష్ణమ నాయుడు,దయ్యాల శ్రీనివాసులు,పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు.శెట్టిగుంట గ్రామానికి చెందిన మంకు కామక్షమ్మ పేరుతో మంజూరు అయిన 46,695 రూపాయలు,ఉప్పరపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి గంగిరెడ్డి కి 81,089 రూపాయలు,చియ్యవరం పంచాయితీలోని ముత్తరాచపల్లికి చెందిన చిట్టేటి యశోదమ్మ కు 1,14,287 రూపాయలు,ఎస్ఆర్ కాలనీకి చెందిన మోపూరు వర్షిని (శిశువు)కు 1,10,242 రూపాయలు, కోడూరు టౌన్ పరిధిలోని పగడాలపల్లికి చెందిన కంబాల ప్రసాద్ (మరణం) కారణంగా 1,64,658 రూపాయలు,ఓబనపల్లి హరిజనవాడకు చెందిన కనుపర్తి సుబ్బమ్మ కు 54,613 రూపాయలు,కొత్తపల్లి గ్రామానికి చెందిన చాపల రమణ కు 58,507 రూపాయలు,గంధరు కథారమ్మ కు 37,100 రూపాయలు,బొజ్జావారిపల్లి హరిజనవాడకు చెందిన చదర్ల రామచంద్రయ్యకు 43,914 రూపాయలు, ఓబులవారిపల్లి మండలంలోని వైకోట గ్రామానికి చెందిన మేకల నాగయ్య 40,350 రూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను తీసుకుని బాధితుల ఇంటికి వెళ్ళి అప్యాయంగా పలకరించి అందరి సమక్షంలో చెక్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుంది అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు.సిఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, యర్రగుండ్ల నీలకంఠయ్య, సర్పంచ్ సాలావక్షి శివశైలజ, చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ బల్లెపల్లి భాస్కర్,కోలా సుబ్రమణ్యం, నాగినేని వెంకటరమణ, బాలసుబ్రమణ్యం,మద్దిన గిరినాయుడు, సుబ్బరాఘవులు,ఎన్ఎస్ఆర్, మునిపెంచల్ రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ మాజీ ఎంపీ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి 40వ వర్ధంతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీపీఐ మాజీ ఎంపీ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి 40వ వర్ధంతి వేడుకలు పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా కార్యాలయం పెన్నా నగర్లో ఘనంగా సిపిఐ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, సీనియర్ కామ్రేడ్ గోపాలం రామకృష్ణులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ పెద్ద పసుపులలో జన్మించిన ఎద్దుల ఈశ్వర్ రెడ్డి భూస్వాముల కుటుంబంలో జన్మించారని, బిఏ వరకు చదివి ఆనాడు ప్రత్యక్ష విద్యార్థి ఉద్యమాలలో మరియు రైతాంగ ఉద్యమాలను నిర్వహించి నిర్బంధాల కాలంలో జైలు జీవితాన్ని గడిపి అక్కడ కమ్యూనిస్టుల సహవాసంతో మార్క్సిజం మాత్రమే సమ సమాజాన్ని నిర్మిస్తుందని నమ్మి ఆ మేరకు జైలు జీవితం అనంతరం ప్రొద్దుటూరు ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ బాధ్యతలు చేపట్టి తనకు పెద్దలు ఇచ్చిన 600 ఎకరాల భూములను సిపిఐ ఉద్యమాలకు ఖర్చుపెట్టి నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు. పోలీసుల నిర్బంధాలతో ఎనుముల కొట్టంలోనే తిండి, నిద్ర, కాల కృత్యాలు తీర్చుకొని కమ్యూనిస్టు పార్టీ కోసం జిల్లా నలుమూలల పార్టీ నిర్మాణాల కోసం, పీడిత ప్రజల కోసం వారి మాన ప్రాణాలను కాపాడటం కోసం ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారు పూర్తి జీవితాన్ని అంకితం చేశారన్నారు. వివాహం చేసుకుంటే కమ్యూనిస్టు ఉద్యమానికి ఎక్కడ ఆటంకం ఏర్పడుతుందోనని ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలినటువంటి త్యాగధనుడు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారన్నారు. సిపిఐ గా కడప పార్లమెంట్ కు నాలుగు దఫాలుగా ఎంపీగా, ఒక దఫా ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారన్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా ప్రభుత్వం నుంచి తనకు వచ్చే అలవెన్సులు అనంతరం వచ్చిన పింఛన్ ను సైతం పార్టీ కోసం ఖర్చు చేస్తూ కేవలం రెండు జతల దుస్తులు, తాను తొడిగిన చెప్పులు, కళ్ళజోడు, ఆయన చదివిన పుస్తకాలు వీటితోనే చివరి దశ వరకు గడిపాడని తదనంతరం వాటిని ఎవరికైనా అవసరం ఉంటే వినియోగించుకోమని వీలునామా సైతం రాసిన మహనీయుడు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారని అన్నారు. ప్రొద్దుటూరు హోమస్ పేట నందలి పాత సిపిఐ కార్యాలయంలోనే ఒంటరిగా జీవించి ఇక్కడే తుది శ్వాసని విడిచారని అటువంటి త్యాగధనుడి పోరాటాల ఫలితంగా గండికోట ప్రాజెక్టుకు నాటి ప్రభుత్వ%శీ% ఎద్దుల ఈశ్వర్ రెడ్డి ప్రాజెక్టుగా మైలవరం డ్యామ్ కు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి పేరుతోనూ నామకరణం చేశారన్నారు. ఎద్దుల ఈశ్వర్ రెడ్డి పోరాటాలు మూలంగానే ఎర్రగుంట్ల ఐసిఎల్ ఫ్యాక్టరీ, కడపలో ఆల్ ఇండియా రేడియో ఏర్పాటు జరిగాయన్నారు. రామాపురంలో దళితులను ఊరి నుంచి తరిమేస్తే వారినందరినీ తీసుకొచ్చి రామాపురంలోనే గుడిసెలు వేయించి వారికి కమ్యూనిస్టు పార్టీ అండను ఇచ్చి అక్కడ నిలబెట్టి గ్రామాల ప్రజల ఐక్యతను అవసరాన్ని చూపినటువంటి గొప్ప దార్శనికుడు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అని కొనియాడారు. ఎద్దుల ఈశ్వర్ రెడ్డి త్యాగమయమైనటువంటి జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయ%శీ% అన్నారు. నేడు ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలకై పక్క రాష్ట్రాలకు, పక్క దేశాలకు తరలి వెళ్తున్నారని ఈ దశలో ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారి పోరాటాలను ఆదర్శవంతంగా తీసుకొని సమాజం కోసం పునరంకితం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సమితి సభ్యులు చంద్రశేఖర్, మచ్చ శ్రీను, సోమల శ్రీనివాసులు రెడ్డి, ప్రమీల, సుజాత, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి చైతన్య, సమితి సభ్యులు మధు, ప్రభాకర్, నాగేంద్ర, అరుణ్, హర్షవర్ధన్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్, పట్టణ ఆఫీస్ బేరర్స్ నాని, మౌనిష్, తౌసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలు కార్యక్రమ నిర్వహణపై

అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పురపాలక సంఘ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నాడు బంగారు కుటుంబాలు కార్యక్రమము నిర్వహణలో భాగంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. బంగారు కుటుంబాలు, నీడ్స్ సర్వే పూర్తి చేయుటకు మార్గదర్శకాలు వార్డ్ అడ్మిన్ లకు గ్రామ సచివాలయాల సెక్రటరీలకు సర్వే నేడు ఉదయం 12 గంటల లోపు పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో రాజుపాలెం ఎంపీడీవో, ప్రొద్దుటూరు రూరల్ ఎంపీడీవో, డిప్యూటీ సీఈఓ, స్పెషల్ ఆఫీసర్ వారితోపాటు 8 మంది మార్గదర్శకులు హాజరై వారికి అవసరమున్న బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని తెలిపారు.

ఘనంగా గొర్రె శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు 62వ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు వైభవంగా నిర్వహించారు. కార్యకర్తలు ఏర్పాటుచేసిన 62 కేజీ ల కేక్ ను ఆయన కట్ చేశారు. శ్రీనివాసులు వంద సంవత్సరాలు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కార్యకర్తలు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆదేశానుసారం నడుచుకుంటూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సిపిఐ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయండి

అన్నమయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పిలుపు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : సిపిఐ అన్నమయ్య జిల్లా 2 వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు అన్నారు ఆదివారం లక్కిరెడ్డిపల్లి స్థానిక పార్టీ కార్యాలయంలో మండల 5వ మహాసభలో మాట్లాడుతూ ఆగస్టు 11 12 తేదీ లో మదనపల్లిలో జరిగే జిల్లా మహాసభలకు కార్మికులు కర్షకులు పార్టీ కార్యకర్తలు సానుభూతి పరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పదివేల కోట్లు నిధులు కేటాయించేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతర పోరాటాలకు సిద్ధమవు తుందని పిలుపునిచ్చారు.సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ కడప బెంగళూరు రైల్వే లైన్ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రాయచోటి పీలేరు మదనపల్లె ప్రాంతాలకు రైలు మార్గం ఏర్పాటుకు చొరవ చూపారు కానీ నాటి జగన్ ప్రభుత్వం ప్రభుత్వ నిధులు లేవని కారణంగా పాత అలైన్మెంట్ను మార్చి ముదిగుబ్బ మీదుగా బెంగళూరుకు మార్చడం జరిగిందన్నారు. కానీ సిపిఐ గా ఈ మూడు ప్రాంతాల అభివృద్ధి కొరకు లైన్ పాత అలైన్మెంట్ పద్ధతిలోనే ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర పాల్గొన్నారు అనంతరం సిపిఐ లక్కిరెడ్డిపల్లె మండలం నూతన కమిటీని ఏర్పాటు చేశారు సిపిఐ మండల కార్యదర్శిగా కే ఓబులేసు సహాయ కార్యదర్శులుగా జగదీష్ రాధాకృష్ణ మండల కార్యవర్గ సభ్యులుగా 9 మంది గిరినాథరెడ్డి సురేష్ బాబు మహబూబ్ బాషా నాగరాజు గణేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- సింహాద్రిపురం : మండల పరిధిలోని స్థానిక రామ్మోహన్ రెడ్డి మోపి దేవి క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరానికి అనంతపురం కిమ్స్ సవేరా నుంచి డాక్టర్ సందీప్, రామాంజనేయులు సిబ్బందితో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆ శిబిరానికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు 150 మంది వైద్య సేవలు వినియోగించుకోగా అందులో 11 మందిని కిమ్స్ సవేరా హాస్పిటల్‌కి రెఫర్ చేయడం జరిగింది. వీరందరిని కూడా సోమవారం నాడు అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి కిమ్స్ సవేరా హాస్పిటల్ మరికొన్ని చికిత్సల అవసరం మేరకు తీసుకెళ్తామన్నారు. ఈ శిబిరంలో ఉచితంగా ఈసీజీ, 2 డి ఏకో, బిపి బి ఆర్ బి ఎస్, పరీక్షలు ఉచితంగా చేశామన్నారు.

పులివెందుల ఖ్యాతిని నిలబెట్టే గెలుపు : బూసిపాటి కిషోర్

విశాలాంధ్ర - పులివెందుల : పులివెందులలో జరగబోయే జెడ్పీటీసీ ఉప ఎన్నికలో మన పులివెందుల ఖ్యాతిని నిలబెట్టే విధంగా విజయం ఉండాలని అభ్యర్థి అయిన తుమ్మల హేమంత్ రెడ్డిని గెలిపించుకోవాలని వైసీపీ సంయుక్త కార్యదర్శి బూసి పాటి కిషోర్ అన్నారు. ఆదివారం వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనుకొని రీతిలో దైవ కార్యక్రమంలో ప్రమాదవశాత్తు మహేశ్వర్ రెడ్డి చనిపోవడం జరిగిందన్నారు. ఈ తరుణంలో పులివెందుల రూరల్ మండలానికి సంబంధించి జడ్పీటీసీకి ఉప ఎన్నిక వచ్చిందన్నారు. మానవీయ కోణంలో ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరం అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆ కుటుంబానికి అండగా, ధైర్యంగా భరోసానిచ్చి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పులివెందుల అభివృద్ధి,సంక్షేమంపై మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. ప్రజలనుభయభ్రాంతులకు గురిచేసి, అబద్ధపు హామీలతో మాయమాటలకు నమ్మవద్దన్నారు.

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక
సోమవారం ఉదయం 9.30 నుంచి దయల్ యువర్ కలెక్టర్
ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437
డీఆర్వో విశ్వేశ్వర నాయుడు వెల్లడి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

సభాభవన్‌లో పిజిఆర్ఎస్ నిర్వహణ

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివోవి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

దయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం

దయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు.ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలో సూపర్ సిక్స్ హామీ నెరవేరిందని కూటమి నాయకులు అన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహకారం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాతలకు ఇచ్చిన హామీలో భాగంగా... 46,85,838 లక్షల మంది రైతుల ఖాతాల్లో 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద మొదటి విడత డబ్బులు రూ.7000 చొప్పున జమ చేసిన సందర్భంగా పెద్దమండ్యం సర్కిల్‌లో సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్, టిడిపి మండల వైస్ ప్రెసిడెంట్ నారా శ్రీనివాసులు, పెద్దమండ్యం గ్రామం యూనిట్ ఇన్చార్జ్ బిక్క మధుకర్ యాదవ్, పెద్దమండ్య గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి భాష, బూత్ కన్వీనర్ తిమ్మయ్య, రామా నాయక్, తండా గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్ నాయక్, టిడిపి నాయకులు రెడ్డి పీర్, సి. గొల్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు తులసి నాయుడు, కృష్ణా నాయక్, బాలసుబ్రమణ్యం, మండల టిడిపి నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

వరి సాగులో లైన్ సోయింగ్ పద్ధతి వలన అధిక దిగుబడులు

విశాలాంధ్ర-వాల్మీకిపురం : వరి సాగులో లైన్ సోయింగ్ పద్ధతిని పాటించడం వలన రైతులకు అధిక దిగుబడులతో పాటు ఆశించిన లాభాలు సాధ్యమైతాయని క్రాప్ డైవర్ట్ బ్లాక్ కోఆర్డినేటర్ రాజారెడ్డి అన్నారు హెచ్డిఎఫ్సి బ్యాంకు పరివర్తన సౌజన్యతో వాసన్ సంస్థ శ్రీ వెంకటేశ్వర విత్తన కమిటీ సంయుక్త సహకారంతో మండలంలోని చింతపర్తి పంచాయతీ ఎర్రగుంట్ల బావి గ్రామానికి చెందిన రైతు గిరీష్ కుమార్ వ్యవసాయ పొలంలో సంస్థ ప్రతినిధుల పర్యవేక్షణలో ఆదివారం దేశ వాలి వరి నారును లైన్స్ సోయింగ్ పద్ధతిలో నాట్లు వేశారు ఈ సందర్భంగా రైతులకు క్షేత్రస్థాయిలో రాజారెడ్డి ప్రకృతి సాగుతో పాటు లైన్స్ సోయింగ్ పద్ధతిలో వేసే వరినాట్లపై అవగాహన కల్పించారులైన్ సోయింగ్ పద్ధతిలో వరి సాగు సులభతరం తో పాటు అధిక దిగుబడులు సాధ్యమవుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

నిలువెత్తు నిర్లక్ష్యం..వెలగని వీధి దీపాలు

విశాలాంధ్ర-సింహాద్రిపురం : మండల పరిధిలోని బలపనూరు ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఎండిన వేప చెట్టులో విద్యుత్ తీగలు,విద్యుత్ స్తంభం ఉండడంతో చెట్టు కొమ్మలు విరిగి విద్యుత్ స్తంభాల నేలకు ఒరిగితే నిత్యం విద్యార్థులు, అలాగే రైతులు తమ పంట పొలాలకు కూలి పనులు చేసుకునేవారు నిత్యం ఆ రహదారిన వెళుతుంటారు. ఎన్ని మార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలిపిన కూడా పట్టించుకునే పాపాన పోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎస్సీ కాలనీలలో రాత్రివేళలో వీధిలైట్లు వెలగక చీకట్లో భయంతో బిక్కుబిక్కుమని జీవిస్తున్నారు. విషపురుగులతో ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వీటికి విద్యుత్ అధికారులు బాధ్యత వహించాలని అవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పట్టు పగలే వీధిలైట్లు వెలుగుతున్న కూడా నిత్యం ఆ దారిన విద్యుత్ శాఖ అధికారులు ప్రధాన రహదారిలోనే వీధి దీపాలు వెలుగుతూనే ఉంటాయి కానీ అటుగా వెళుతున్న అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే కాలనీలో రాత్రి వేళలో పనిచేయని విధి దీపాలను మరమ్మతులను చేపించాలని . అవసరమైన ప్రదేశాలలో కొత్త వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

ఘనంగా ఎద్దుల ఈశ్వర్ రెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-పోరుమామిళ్లరూరల్ : పోరుమామిళ్ల పట్టణం ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో ఈశ్వర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో గౌరవ అధ్య క్షులు సఫా ఫిరోజ్ మండల అధ్యక్షులు రఫీ మండల కార్యదర్శి హుస్సేన్ భాష ఇన్సాఫ్ కమిటీ ట్రెజరీ చాంద్ బాషా సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ కలసపాడు మండల కార్యదర్శి సునీల్ కుమార్‌లు మాట్లాడుతూ కడప పార్లమెంటు ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి పార్లమెంట్ సభ్యులు ఎద్దుల ఈశ్వర్ రెడ్డిని ఈతరం కమ్యూనిస్టు నాయకులు గొప్ప ఆదర్శ వాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ కార్యకర్తలు ఏ భాష, ఇంతియాజ్, షేక్ పీరా, మహబూబ్ బాషా, అల్తాఫ్, మహబూ బాషా, సోహెల్, కాజా, అబ్దుల్లా, ఇన్ సబ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దవటం ఏపీ ఎన్జీజివో అధ్యక్షునిగా సుబ్బారాయుడు, కార్యదర్శిగా సి హైమావతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏపీ ఎన్జీజివో సిద్దవటం తాలూకా యూనిట్ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా టీ తిమ్మా రెడ్డి సహాయ ఎన్నికల అధికారి వి.పోల్ రెడ్డి పరిశీలకులుగా డి.రవికుమార్ జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు నియమించారు, ఆదివారం స్థానిక ఏపీ ఎన్జీజివో కార్యాలయంలో సిద్దవటం తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, విచ్చేసారు. ఎన్నికల అధికారి టీ తిమ్మరెడ్డి మాట్లాడుతూ సిద్దవటం యూనిట్ తరఫున మొత్తము 12 మంది కార్యవర్గ సభ్యులు నామినేషన్ వేయవలసి ఉండగా 12 మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేయడంతో ఎన్నికల అధికారి 12 స్థానాలకు ఒక్కొక్కరు రావడంతో పోటీ లేకుండా అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తిమ్మా రెడ్డి ప్రకటించారు ఈ కార్యవర్గము మూడు సంవత్సరాలు కొనసాగుతుందని తెలిపారు ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి రవికుమార్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియ జేశారు. జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు మాట్లాడుతూ పెండింగ్ డిఏలు పిఆర్సి సరెండర్ బిల్లులు మెడికల్ డిపార్ట్మెంట్ ఎఫ్ టి ఏ బిల్లులు త్వరలో రాష్ట్ర సంఘము ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్త రని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి శ్రీనివాసులు,జిల్లా కోశాధికారి నిత్య పూజయ్య సీటీ వైస్ ప్రెసిడెంట్ పద్మనాభం, యన్ జి జి వో నాయకులు పాల్గొన్నారు.